# పాలకుర్తి వాణి


మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 103 | వరంగల్ | బుధవారం, 31 డిసెంబర్ 2025 | పేజీలు : 03




# చదువు, క్రీడలు రెండూ ముఖ్యమే

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ:** జిల్లాలోని ధర్మకంచ మినీ స్టేడియంలో జిల్లా స్థాయి PMSHRI పాఠశాల విద్యార్థుల క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై జ్యోతి ప్రజ్వలన, జాతీయ పతకావిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలకి ప్రభుత్వం అన్ని వసతులు కల్పస్తుందని.. వాటితో విద్యార్థులు లబ్ది పొందాలని, చదువుతో పాటు ఆటలు కూడా బాగా ఆడాలని, చదువు ఆటలు రెండు ముఖ్యమే అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ AD సత్తా నారాయణ మూర్తి, CMO నాగరాజు, SGF సెక్రెటరీ గొర్సింగ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మీ భవిష్యత్ మీ చేతుల్లోనే



పాలకుర్తి వాణి, జనగామ: ప్రాణాలు అతి ముఖ్యమని, రోడ్ భద్రత నియమాలను పాటిస్తే.. ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. NMR గార్డెన్ లో మంగళవారం రోడ్ భద్రత, ప్రమాద నివారణలపైన RTA మెంబెర్ అభి గౌడ్ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిదిగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ.. భౌగోళికంగా జిల్లా లో నేషనల్ హై వే, ప్రధాన రహదారులు ఎక్కువ విస్తీర్ణం తో ఉన్నాయని.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండ పాటించాలన్నారు. కార్యక్రమం లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, RTA మెంబెర్ అభి గౌడ్, వివిధ కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా యూరియా బుకింగ్ యాప్

**జనగామ:** యూరియా బుకింగ్ యాప్ రైతులకు సులభంగా, పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా యూరియా పంపిణీ చేయడంలో అత్యంత ఫలప్రదంగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. యాప్ ద్వారా జరుగుతున్న అమ్మకాలను కలెక్టర్ మంగళవారం స్టేషన్ ఘనపూర్ PACS ని సందర్శించి.. ఫర్టిలైజర్ బుక్కింగ్ యాప్ పని తీరును స్వయంగా పరిశీలించారు. యాప్ పైన రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. యాప్ వల్ల యూరియా కొనుగోలు సులభమయ్యిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.





# సర్పంచి.. ఒకసారి ఇటు చూడండి

- మురుగునీటి నిల్వ తో భరించలేని దుర్వాసన
- శుభ్రం చేయాలని స్థానికుల వేడుకోలు

3 లో



# రామ నామస్మరణతో మార్మోగిన వల్మిడి

3 లో



3 లో

# ఇదేమి పద్ధతి డాక్టర్ సాబ్..!

- పాలకుర్తి వాణి దినపత్రిక స్పందన
- ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్

# సోమనాథ కళా పీఠం పురస్కారాలు

■ **నేడు పాలకుర్తిలో ప్రదానం**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** "సోమనాథ కళా పీఠం" సాహిత్య సాంస్కృతిక వేదిక 202324 ద్వైవార్షిక పురస్కారాలు 2025 డిసెంబర్ 31 బుధవారం నాడు తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని జన్మస్థలమైన జనగామ జిల్లా పాలకుర్తిలోని సిద్ధార్థ విద్యాలయంలో ప్రదానం చేయనున్నట్లు పీఠం అధ్యక్ష కార్యదర్శులు డా. రాపోలు సత్యనారాయణ, ఇమ్మడి దామోదర్ తెలిపారు. "సోమనాథ సాహిత్య పురస్కారం" ను డా. దివాకర్ల రాజేశ్వరి (బెంగళూరు), "సోమనాథ సామాజిక శోధన పురస్కారం" ను డా. పండితారాధ్యుల సీత (ద్వారకా తిరుమల, ఏలూరు జిల్లా), "సోమనాథ రంగస్థల పురస్కారం" ను మోహన్ సేనాపతి (హైదరాబాద్), "పందిళ్ల శేఖర్ బాబు రాజయ్య శాస్త్రి స్వచ్ఛంద భాషా సేవ పురస్కారం" ను కోడిహళ్లి మురళీ మోహన్ (అనంతపురము జిల్లా), "వి చలపతి రావు సాహిత్య పురస్కారం" ను డా. చెన్నమనేని పద్మ (బోర్నపల్లి, జగిత్యాల జిల్లా), "బండారు తమ్మయ్య సాహిత్య పురస్కారం" ను డా. దామెర వెంకట సూర్యా రావు (విశాఖపట్టణం), "డా. రాపోలు సోమయ్య ప్రతిభా పురస్కారం" ను బొడిగె సూర్య ప్రకాశ్ (లక్ష్మినారాయణపురం, పాలకుర్తి మండలం), దేవగిరి రాజయ్య స్మారక "పద్య ప్రవాహ" బిరుదును డా. కె. బాలస్వామి (మరికల్, నారాయణపేట జిల్లా) లకు అందజేయనున్నట్లు వారు స్పష్టం చేశారు. అదే విధంగా డా. సత్తెనపల్లి బాబు వ్రాసిన "శైవ సాహిత్యం సామాజిక దృక్పథం", డా. కె. బాలస్వామి రచించిన "ఓం నమః శివాయ" గ్రంథాల ఆవిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. సాహిత్యాభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# సోమేశ్వర సన్నిధిలో ఎర్రబెల్లి ఉష

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని పాలకుర్తిలోని స్వయంభు సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎర్రబెల్లి ఉష దయాకర్ రావుకు స్వామి వారి తీర్థం ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కడుదల కరుణాకర్ రెడ్డి, వీరమనేని సోమేశ్వరరావు, పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, పార్టీ శ్రేణులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# దాన సంస్కారాలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన కోట పుల్లమ్మ సోమవారం రాత్రి మృతి చెందగా ఆమెకు ఎవరు లేకపోవడంతో గ్రామ పంచాయతీ సహకారంతో పాటు కొంతమంది కులస్తులు కలిసి దాన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిదురాల ఎల్లయ్య, బైరు భార్గవ్, చిదురాల మార్కండేయ, నాగేశ్వర్, మామిండ్ల లక్ష్మణ్, తోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను కలిసిన బబ్బూరి



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను నందినగర్ నివాసంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసిన బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్. ఈ సందర్భంగా స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు అత్యధిక పంచాయతీలు గెలవడం పట్ల కేసీఆర్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ని అభినందించారు.




# విద్యార్థులకు చదరంగం బోర్డుల పంపిణీ

**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** మండలంలోని అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఒక చెస్ బోర్డు చొప్పున పంపిణీ చేశారు. గాదె గోపాల్ రెడ్డి ఆర్థిక సహకారంతో ఈ చెస్ బోర్డులు అందించారు. మండల విద్యాశాఖ అధికారి బుదారపు శ్రీనివాస్, చెస్ నెట్వర్క్ ప్రతినిధి రాజేశ్వర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. చదరంగం క్రీడ మానసికంగా వ్యక్తిని బలంగా తయారు చేస్తుందని ఈ సదవకాశాన్ని అందరు విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. సర్పంచ్ ముదసాని పారిజాత సురేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని చెస్ ఆడటం వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుందని గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. సిరీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఉప సర్పంచ్ వినోద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అవుతాము

**పాలకుర్తి ఎంపీడీఓను కలిసిన బిఆర్ఎస్ సర్పంచ్ లు**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఇటీవల నూతనంగా గెలుపొందిన పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లు ,పాలకుర్తి ఎంపీడీఓ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి సన్మానించారు. నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లు మాట్లాడుతూ తమ గ్రామాల అభివృద్ధి కోసం పనిచేస్తామన్నారు.తమ ఎన్నికకు సహకరించిన తమ గ్రామాల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు..అనంతరం పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో గెలుపొందిన బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లకు ఎంపీడీఓ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయనాగన్న గౌడు, రాఘుపురం సర్పంచ్ నల్ల పద్మనాగిరెడ్డి, గుడికుంట తండ సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్, మల్లంపల్లి సర్పంచ్ పోశాల వెంకన్న గౌడ్, దర్దేపల్లి సర్పంచ్, ఘనపురం రేణుకసురేష్,బొమ్మెర పెద్దతండB సర్పంచ్ లకావత్ తిరుపతి, లక్ష్మి నారాయణపురం సర్పంచ్ బోడిగే ప్రదీప్, ముత్తరం సర్పంచ్ చింతకింది అనితఉపేందర్, తొర్రుర్ సర్పంచ్ పసులది యాకయ్య, మంచుప్పుల సర్పంచ్ బోలాగని కల్పనశ్రీనివాస్, కొండాపురం సర్పంచ్ గడ్డం కిరణ్, తిరుమలగిరి సర్పంచ్ చేరిపెల్లి మమతయాకయ్య, మేకలతండ సర్పంచ్ లకావత్ స్వర్ణసుధాకర్, సిరిసన్న గూడెం బానోత్ యాకన్న, గోపాలపురం సర్పంచ్ కోస్నా సోమిరెడ్డి, శాతపురం దుబ్బాతండ సర్పంచ్ హాపవత్ మంజులనరేష్, కిష్టపురం తండ సర్పంచ్ బానోత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ కు
# గురుకులం విద్యార్థులు




పాలకుర్తి వాణి, కొడకండ్ల : జనగామలో జిల్లా కేంద్రంలో తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో కొడకండ్ల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎంపికయ్యారు. ఎం.సహస్ర, ఎ. సన ఇద్దరు రెసిడెన్షియల్ మోడల్ స్కూల్ కేటగిరిలో ప్రధమ స్థానం సాధించి ఇద్దరు కూడా రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ తెలిపారు.వచ్చేనెల 4వ తేదీన హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థినులను ప్రిన్సిపల్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.



# రామ నామస్మరణతో మార్మోగిన వల్మీడి

**ఉత్తరం ద్వారం దర్శనం వల్మీడీ చేసుకున్న భక్తులు**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : జనగాం జిల్లా పాలకుర్తి మండలం వల్మీడీ గ్రామంలోని పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్రస్వామి క్షీరగిరి క్షేత్రం మంగళవారం తెల్లవారు జాము నుండి వాల్మీక క్షేత్ర తీరాన భక్తజనులు శ్రీరామనామస్మరణ మార్మోగింది. శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో కొలువుదీరిన స్వామివార్లను భక్తులకు దర్శనం ఇవ్వడం తో పాటు.. సాక్షాత్తు ఆ వైకుంఠాన్ని తలపించింది.. ఇది కనులారా చూడడానికి సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం వాల్మీకి క్షేత్రంలో జై శ్రీరాం.. జైజై శ్రీరాం అంటూ హర్షధ్వానాలు చేస్తుండగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.ఏటా ముకోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు ఆలయానికి తరలివచ్చి



స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు., మేళతా ళాలు, వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల భజన కీర్తనలతో ఆలయం మారుమోగింది. పాలకుర్తి సీఐ జానకి రామ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మీ చంద్రయ్య, భక్తులు,ప్రధాన అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.







ఇదేం పద్ధతి డాక్టర్ సాబ్.. !

పాలకుర్తి వాణి, దేవరుప్పుల :

- పేరుకు వైద్యాధికారులు ఇద్దరున్నారు..!
- కానీ అందుబాటులో ఒక్కరూ లేరు?

# ఇదేమి పద్ధతి డాక్టర్ సాబ్..!

- **పాలకుర్తి వాణి దినపత్రిక స్పందన**
- **ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్**

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల:** ఇదేమి పద్ధతి డాక్టర్ సాబ్...! శీర్షికతో పాలకుర్తి వాణి దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించి దేవరుప్పుల మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్. సందర్శించారు.ఆరోగ్య కేంద్రంలోని ఓపి రిజిస్టర్ ను, అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి, ఆస్పత్రిలోని మందుల నిల్వలు,వైద్యుల హాజరు,రోగులకు సేవలు అందుతున్న తీరును ఆస్పత్రిలోని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వైద్యం కోసం మండలం నుండి ప్రజలు వస్తారు. సకాలంలో వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉండాలని,పేద ప్రజలు తమ రోగాన్ని తెలిపేందుకు మండలకేంద్రానికి వైద్యులున్నారని వస్తారని,మీరు అందుబాటులో లేకుంటే ప్రతీ చిన్న జబ్బుకు కూడా జిల్లా ఆస్పత్రికి వెళ్ళాల్సివస్తుందని,ఇకనుండి ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని,ఆస్పత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టి తీసుకురావాలి అన్నారు. తక్షణమే ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకెళతానని తెలిపారు.





# ఇరుముడి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

**పాలకుర్తి వాణి,కొడకండ్ల:** జనగాం జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆంజనేయస్వామికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో శివ గురు స్వామిఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వాముల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల సర్పంచ్ దూలంమమత సతీష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మసురం రవీందర్, యెన్నం శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచి.. ఒకసారి ఇటు చూడండి

- **మురుగునీటి నిల్వ తో భరించలేని దుర్వాసన**
- **శుభ్రం చేయాలని స్థానికుల వేడుకోలు**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్** : సర్పంచ్ ఎన్నికలు ముగిశాయి. పాలకవర్గ సభ్యులు కొలువుదీరారు. ఇక క్రమంగా గ్రామాల్లో అభివృద్ధి సౌకర్యాలు మెరుగు పడటమే తరువాయి.. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని చాలా వీధుల్లో మురుగునీటి వ్యవస్థ అధ్వానంగా ఉంది. శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన కారణంగా స్థానికులు భరించలేకపోతున్నారు. నిత్యం నానా ఇబ్బందులు పడుతున్నారు. నూతన పాలక వర్గ సభ్యులు పట్టించుకోవాలని కోరుతున్నారు. పాలకుర్తి పట్టణంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ వెనుక భాగంలో చెత్తాచెదారంతో పాటు పిచ్చి మొక్కలు మురుగునీటి నిలువ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341